# నేరం ఒకరిది, శిక్ష వేరొకరిది!



-బి. పి. రెడ్డి,
ఆర్. బి. ఎన్. ప్రసాద్

**రవి** నడుస్తున్నాడు. రోడ్డు మీద కసికసిగా నడుస్తున్నాడు. చీకటిపడి చాలాసేపయింది. మామూలుగా అయితే ఆ సమయానికి ఇంట్లో ఉండేవాడు కానీ, ఆ రోజెందుకో అతనికి ఇంటికి వెళ్ళ బుద్ధి కావటం లేదు. అతని శరీరంలోని ప్రతి అణువూ — "పగ తీర్చుకో", "పగ తీర్చుకో" అని శాసిస్తూంది. తనలో ఉవ్వెత్తున లేచే అలజడిని, ఆవేశాన్ని బలవంతంగా అణుచుకొంటూ రోడ్డు మీద నడుస్తున్నాడు రవి.

గమ్యంలేని బాటసారి పయనంలా ఉంది అతని నడక. ఎటు వెళ్ళాలో తోచడం లేదు. అతని మనసు—ఎవరు సహాయం చెయ్యగలరా?' అని అన్వేషిస్తూంది. ఉన్నట్టుండి విక్రమ్ గుర్తుకు వచ్చాడు. 'అవును! విక్రమ్ మాత్రమే ఈ క్లిష్ట సమయంలో సహాయం చెయ్యగలడు' అనుకుంటూ, అతని ఇంటివైపు నడక సాగించాడు.

ఒక వంద అడుగులు నడిచాడో, లేదో కరెంటు పోయింది. కరెంటు లేని ఆ బజారు స్థితి రవి ఆలోచనల్లాగానే గజిబిజిగా తయారయింది.

పది నిమిషాలు నడిచాడు.

విక్రమ్ ఇంటి ముందు ఆగాడు. తలుపు తెరిచే ఉంది. 'అంటే—లోపలే ఉన్నాడన్న మాట' అనుకుంటూ మెల్లిగా తలుపు మీద తట్టాడు. కరెంటు లేకపోవడంతో ఒకటి రెండు కొవ్వొత్తులు తమ శరీరాన్ని కాల్చుకుంటున్నాయి.

'యా!' అంటూ ముందు గదిలోనే కూర్చున్న విక్రమ్ లేచి వచ్చాడు.

రవి రాకకు, అందునా ఆ సమయంలో తన దగ్గరకు వచ్చినందుకు కాస్సేపు ఆశ్చర్యపడినా తేరుకున్నాడు.

"ఏరా! నీ ఫామిలీ లేదా?" విక్రమ్ అడిగాడు.

"అందరూ ఉన్నారు కానీ, నీతోనే పని పడింది. అందుకే నీ దగ్గరికి వచ్చాను!"

"అదేమిట్రోయ్! నాతో పనా? సర్లే! ముందు కూర్చో!" రవి కో కుర్చీ చూపించి తాను కూడా సోఫాలో కూర్చున్నాడు విక్రమ్.

"విక్రమ్! ఒక అమ్మాయి మీద పగ తీర్చుకోవాల్రా. అందుకు నీ సహాయం కావాలి!"

రవి మాటలకు విక్రమ్ అదిరి పడ్డాడు. వింతగా రవి ముఖంలోకి చూశాడు. అతని ముఖం బాగా కనపడాలనేమో కరెంటు వచ్చింది.

"అవున్రా. నే నొక అమ్మాయి మీద పగ బట్టాను. ఆ పగ తీరేదాకా నాకు నిద్ర పట్టదు. ఈ మధ్య ఆఫీసులో కూడా నేను సరిగ్గా పనిచేయ లేక పోతున్నాను. ఎప్పుడూ లేనిది నా భార్య మీదా, బాబు మీదా కూడా అనవసరంగా చిరాకు చూపిస్తున్నాను. నాలుగు రోజుల నుండి నాలో ఎంతో మార్పు వచ్చింది. నా భావాలకూ, ఆదర్శాలకూ, చివరికి నా అంతరాత్మకూ కూడా వ్యతిరేకంగా నా ఆలోచనలు సాగుతున్నాయిరా."

"ఒరేయ్ రవీ! నీ వాలకం చూస్తూంటే నువ్వేదో మిస్టరీలో ఇరుక్కున్నట్లనిపిస్తూంది! నీ లాంటి వ్యక్తి మారడం అంటే ఇదేదో చాలా పెద్దకేసేరా. చెప్పు మరి. ఏం జరిగిందో!" రవి మాటల్ని మధ్యలోనే ఆపి అన్నాడు విక్రమ్.

"నీతో చెపుదామనే వచ్చాన్రా! మరేదన్నా విషయం అయితే నా భార్యతోనే చెప్పుకొని, ఆమె సలహానే అడిగి ఉండేవాణ్ణి. కానీ, ఈ విషయానికి సంబంధించిన నీడ తన మీద పడినా కూడా తను సహించలేదు."

భార్యకు అంత గౌరవం ఇస్తున్న రవిని కాస్త ఆశ్చర్యంగా చూడసాగాడు విక్రమ్.

"ప్రతి సోమవారం మా కంపెనీకి సెలవు కద? సెలవు రోజున ఉదయం కానీ, సాయంత్రం కానీ ఫోటోలు తీసుకోవడానికి ఎక్కడికో ఒక చోటికి వెళుతూ ఉంటాను. అలాగే మొన్న సోమవారం జూకు వెళ్ళాను. ఏదో కొత్త జంతువు వచ్చిందని ఎవరో చెబితే దాని ఫోటోలు తీసుకోవచ్చని అనుకున్నాను".

ఆగాడు రవి, "కాసిని మంచినీళ్ళిస్తావా?" బయట వాతావరణం చల్లగా ఉన్నా, నుదుట పట్టిన చెమటను రుమాలుతో తుడుచుకుంటూ అడిగాడు.

విక్రమ్ లోపలికి వెళ్ళి ఫ్రిజ్ తెరిచి, ఒక మంచి నీళ్ళ బాటిల్ తెచ్చి, రవి ముందు పెట్టాడు. బాటిల్ చేత్తో పట్టుకుని మళ్ళీ మొదలు పెట్టాడు రవి.

"ఆ కొత్త జంతువును రకరకాల ఏంగిల్స్‌లో ఫోటోలు తీశా. ఎన్ని తీసినా నా కెందుకో తృప్తి కలగలేదు. అదెందుకో కొద్దిగా డల్‌గా ఉంది. మాలిని అదే అడిగా. 'నాలుగు గంటలకు దానికి తిండి

పెడతా. అప్పుడు హుషారుగా ఉంటుంది, సాబ్!' అన్నాడు. నా కెందుకో నాలుగు గంటల వరకూ ఉండి మళ్ళీ ఫోటోలు తీద్దామనిపించింది. ఎలాగో ఒకలా రెండు గంటలు గడుపుదామనుకుంటూ మెల్లెక్క తిరిగాను.''

గట్టిగా నిట్టూర్చి మళ్ళీ మొదలు పెట్టాడు రవి.

''కాస్సేపు విశ్రాంతి తీసుకుందామని ఒక మామాల ఉన్న చెట్ల తోపులోకి నడవ సాగాను. మామూలుగా ఆ ప్రదేశంలోకి ఎవ్వరూ రారు. నేను మాత్రం అప్పుడప్పుడు కాస్త విశ్రాంతి తీసుకోవాలనుకుంటే ఆ తోపుల్లోనే పడుకుంటూ ఉంటాను. కెమెరా కిట్ తెరిచి టవల్ తీసి నేలమీద పరిచి దాని మీద నడుం వాల్చాను. కొద్ది క్షణాలు గడిచాయి. ఉన్నట్లుండి ఎక్కడినుంచో ఒక రకమైన మమాలుగు వినిపించింది. నా గుండె దడ దడ లాడింది. లేచి కూర్చున్నా. క్షణంలో టికి తన్మయత్వం నిండిన తియ్యటి నవ్వు మెల్లగా వినిపించింది.''

''ఎనిమ్రోయ్! డిటెక్టివ్ అయిపోలేదు కదా?'' విక్రమ్ రవిని ఉద్దేశించి అన్నాడు. అయినా రవి విక్రమ్ మాటల్ని పట్టించుకోలేదు.

బాటిల్‌లోని నీళ్ళు అయిపోయాయి. బాటిల్‌ను పక్కనే పెట్టాడు.

''ఆ మమాలుగా, నవ్వూ విని ఏదో దయ్యం అన్న అనుభూతి, ఆ తరవాత కొద్దిగా భయం కూడా కలిగాయి. ఒక్కసారి ఒళ్ళు జలదరించింది. కొద్ది క్షణాలకు నలుగురైదుగురి పకపకలు వినిపించాయి. నా కంతా అయోమయంగా అనిపించింది. వెంటనే మొండి ధైర్యంతో పోర్టబుల్ కెమెరా స్టాండ్‌ను చేత్తో పట్టుకుని గుసగుసలు వస్తున్న వైపు నడిచా. ఆ గుసగుసలు ఒక ఆడ, కొన్ని మగ గొంతుల కలయిక అని అర్థం చేసుకోవడానికి నాకు ఎంతో సేపు పట్టలేదు. వాళ్ళేం చేస్తున్నారో చూద్దామన్న ఆత్రంతో చిన్న పాద లాగా ఉన్న గుబురులోంచి అటు వైపు చూశా. నలుగురు కాలేజీ కుర్రవాళ్ళ మధ్య ఒక అందమైన అమ్మాయి''

అమ్మాయి రంగం లోకి రాగానే విక్రమ్ రెట్టింపు ఉత్సాహంతో రవి దగ్గిరికి జరిగాడు. అమ్మాయిల అంతరంగాన్ని క్షుణ్ణంగా చదవడంలో ఎన్నో ఢక్కామొక్కలు తిన్న విక్రమ్‌కు రవి మాటలు ఎంతో మృదువుగా, మధురంగా వినిపించ సాగాయి.

''ఆ అమ్మాయిని చూడగానే నేను అదిరిపోయాను. నలుగురి చేతుల్లో నలిగిపోతున్న ఆ పడుచు పిల్ల ఎవరో కాదు—నేను రోజూ చూసే ఒక అందాల బొమ్మ. ఇరవై ఏళ్ళ లోపు వయసులో తళతళ మెరిసే ఒక కన్నెపిల్ల! అమాయకమైన ఆ కళ్ళు ఎవరినయినా ఒక్క చూపులోనే ఆకట్టుకుంటాయి. చక్కటి ముఖం, పట్టుదారాల్లా నిగనిగలాడుతున్న ఆ జుట్టు—అప్పుడే విరబూసిన మల్లెపూవులా ఎంతో అందంగా ఉంటుంది ఆ అమ్మాయి!''

''ఇంతకీ ఎవర్రా ఆ అమ్మాయి?'' విక్రమ్ అడిగాడు.

''మా ఇంటికి రెండు మూడిళ్ళ అవతల ఉంటుంది ఆ అమ్మాయి. ప్రస్తుతం ఏదో కాలేజీలో చదువుతోంది. అయితే నాకుమాత్రం ఆ అమ్మాయి మాత్రం ఎప్పుడూ అమాయకంగా ఉన్నట్టే కని

FREE ! **ముత్యాల సరాలు** ఉచితం!

# స్వాతంత్ర్యము

1947 వ సం. ఆగస్టు 15 వ తారీఖున మన దేశములో బ్రిటీషు ప్రభుత్వము వారి పరిపాలన అంతమయింది. ఆనాడు భారతదేశపు ప్రజలంతా ఆనందోత్సాహముతో ఉరకలు వేశారు. హిందూ దేశము మీద స్వాతంత్ర్యభానుడు ఉదయించాడు. ఆంగ్లేయులు దేశము విడచి వెళ్ళిపోయారు. ఈ స్వాతంత్ర్యము కోసము ఎంతమంది ఎంతకాలము నుండి శ్రమించారో! ఎంతమంది కారాగృహముల చిత్రహింసలకు గురి అయ్యారో! ఎంతమంది దేశభక్తులు వారి విలువైన ప్రాణాల్ని సమర్పించారో! తలంచుకుంటే ఒక సత్యం బోధపడుతుంది' ఈ ''స్వాతంత్ర్యము'' అనేది చవకగా వచ్చేదికాదు. ఇది చాలా ఖరీదుతో పొందదగినదని అనుకోనక తప్పదు.

లిబర్టీ ఈజ్‌నాట్ చీప్ అని ఒక దేశభక్తుడు అన్నాడు. దేశం కోసం మరణించిన అమర వీరులని తలంచుకొని కన్నీళ్ళు కార్చుతాము. వారి జ్ఞాపకార్థము సభలు, సమావేశాలు ఏర్పాటుచేసి వారు చేసిన త్యాగాన్ని వెయ్యి మాటలతో పొగుడుతూ ఉంటాము. వారి పేర నిధులు సంగ్రహించి నగరములను కట్టి వారి పేరు పెట్టుకొంటాము. వారి అడుగుజాడల్లో ప్రతి భారతీయుడు నడవాలని ఆశిస్తాము. ఈ దేశభక్తుల కొరకు మనము ఎన్నెన్ని చేసినా వీరు పడ్డ శ్రమలు, చేసిన త్యాగం అర్పించిన సమర్పణల ముందు ఇవి అన్ని ఎంతో అల్పమైనది గానే కనిపిస్తూ ఉంటాయి.

ఏది ఏలాగున్నా ఎవరికీ బానిసలుగా ఉండకుండా స్వతంత్రముగా బ్రతకాలనీ ప్రతి ఒక్కరూ కోరుకొంటారు. స్వాతంత్ర్యము కోసం జరిగిన సమరములో దేశములోని ప్రజలందరూ పాలు పంపులు పొంది యుండక పోవచ్చునేమో కానీ కొంతమంది ఒనర్చిన త్యాగ సహితమయిన సమర్పణ వలన దేశములోని ప్రజలందరికీ స్వాతంత్ర్యము వచ్చేసింది. అటువలెనే ప్రపంచములోని మానవులందరికి పాపమనే బానిసత్వము నుండి విడుదల చేయుటకు యేసుక్రీస్తు చిత్రహింసలకు గురి అయ్యి సిలువ మ్రానుమీద తన విలువైన ప్రాణాన్ని సమర్పించాడు.

లోకమంతటినీ జయించినా వీరాధివీరులనేకులు తమ్మును తాము జయించుకొనుటలో అపజయము పొందారు. శరీర కార్యక్రమములకు బానిస అయిన మానవుడు ఆ పాప బంధకముల నుండి విడుదల పొందుటకు దైవశక్తి ఎంతైనా అవసరం. శరీర కార్యములు స్పష్టమై యున్నవి. అవేమనగా జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహములు, మత్సరములు, క్రోధములు, కక్షలు చేదములు, విమతములు, అసూయలు, అల్లరితో కూడిన ఆటపాటలు. ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరు.

పాపము చేయు ప్రతివాడు పాపమునకు దాసుడు. పైన చెప్పిన శరీర కార్యముల మీద మన విజయము సంపాదించిన నాడే మానవులకు నిజమైన స్వాతంత్ర్యము కలుగగలదు. పాపపు చెరలోనున్న వారికి విడుదల కలిగించుకొనుటకు క్రీస్తు ప్రభువు ఈ లోకమునకు వచ్చాడు. ''ఈ దైవ కుమారుడు మిమ్మును స్వతంత్రులుగా చేసిన యెడల మీరు నిజముగా స్వతంత్రులై యుందురని'' ఆయన అంటున్నాడు. ప్రభువు శక్తివలన త్రాగుబోతులనేకులు స్వస్థచిత్తులయ్యారు. లంచగొండిలు నిజాయితీ పరులై పనులు చేశారు. దొంగలు, అబద్ధీకులు, హంతకులు హృదయ పరివర్తన చెంది సత్యము కొరకు హతసాక్షులయ్యారు.

''మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు. . అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని'' పలికిన యేసుక్రీస్తు గురించి తెలుసుకొన్నారా?

–చదలవాడ చంద్రమతీదేవి


ఉచితం !! ఉచితం !!!

దేవస్వరూపుడైన యేసుక్రీస్తు జీవిత చరిత్ర. ఆయన కమనీయ బోధలు తెలిపే అందమైన పుస్తకం ఉచితంగా కావాలనుకుంటే మీ చిరునామా మాకు వెంటనే వ్రాయండి. పోసు ఖర్చులు మేమే భరించి ఉచితంగా మీకు పుస్తకం పంపుతాము.

ఫార్ కార్నర్స్.
పోస్టు బాక్సు నెం. 35
ఖైరతాబాద్,
హైదరాబాద్-4.

FAR CORNERS.

GOSPEL MESSAGE INSERTED BY FAR CORNERS







పించేది. నేను ఆ పిల్ల నెప్పుడూ ఆదేదో రకమైన అన్యాయంగా చూస్తూ ఉండేవాణ్ణి. పరదాగా ఆమెను చూస్తూంటే నా కెందుకో నవ్వొచ్చేది."

"ఆ పిల్ల పేరేమిటో చెప్పలేదురోయ్!" కొంటెగా అడిగాడు విక్రమ్.

"వీణ అనుకుంటా."

"వా! స్వీట్ నేమ్!" విక్రమ్ మెచ్చుకొంటూ సిగరెట్ వెలిగించాడు.

"నేనూ ఒకప్పుడు అలాగే అనుకునేవాణ్ణి. కానీ, ఆ రోజున వీణను ఆ పరిస్థితుల్లో చూసిన వాళ్ళ మతి పోయినంత పని అయింది." నిట్టూరుస్తూ అన్నాడు రవి.

"ఇంతకూ నీ బాధేమిట్రా? ఆమె ఎలా తిరిగితే నీ కేమిటి?" సిగరెట్ పొగను ఉంగరాల్లా గాలిలోకి వదులుతూ అన్నాడు విక్రమ్.

"కాదురా—ఆ వీణను అలా వదల కూడదు! అది నా పిల్ల ఆ నాడు నన్ను చూసినప్పుడు సిగ్గుతో తలవంచు కొంటుందనుకున్నాను. ఎంతో అసభ్యంగా వ్యవహరి స్తున్న వాళ్ళంతా నన్ను చూడగానే చెదిరిపోయినా, వీణ మాత్రం నన్ను లక్ష్య పెట్టకుండా వాళ్ళకు ఇంకాస్త దగ్గరగా జరిగింది. నన్ను పిచ్చి వాడిలా చూసింది. కన్ను కొట్టింది. తన దగ్గరికి రమ్మని సైగ చేసింది! నాకు ఒళ్ళు మండిపోయింది. కోపంతో వారిని వదిలించా."

"ఏమిట్రోయ్! కన్నుకొట్టడంతో ఆగకుండా ఇంకేమయినా చేసిందా?" ఉత్సాహంగా అడిగాడు విక్రమ్.

"అక్కడితో ఆగితే ... ఆ రోజే ఆ వీణని మరిచిపోయి ఉండేవాణ్ణి. వాళ్ళకు బుద్ధి చెబుదామని ముందుకు వెళ్ళిన నాకు ఎందుకో ఆశ్చర్యం వేసింది. ఎవరెట్లా పోతే నా కేమిటని వెనక్కు తిరిగాను. కానీ, నేను వెనక్కు తిరగబోతూంటే ఒక్క ఉదుటున లేచి వచ్చి నా వెనకనుంచి చేతులు వేసి నన్ను పట్టుకొంది వీణ!"

"ఆఁ ... పట్టుకొందా?" అనుకోని అవకాశం రాలేదే! అన్నట్టు చూస్తూ అన్నాడు విక్రమ్.

"వీణ నా మీద చేతులు వేయగానే నా మీద తేళ్ళూ, జెర్రులూ పాకినట్టు అనిపించింది. అప్పటికే మా కాలనీలో ఆ అమ్మాయి గురించి కొన్ని వదంతులు ప్రచారంలోకి వచ్చినా, నేను నమ్మలేదు. అమాయకంగా ఉండే ఆ బిడియపు చూపుల పిల్లని మీద అలాంటి అపవాదులు వేస్తున్న వాళ్ళను నేను మందలించేవాడిని. కానీ, అదే నా ముందు అలా ప్రవర్తించగానే నాకు ఒళ్ళు మండిపోయింది. వెంటనే ఆమెను వెనక్కు తోశాను. వెళ్ళి కింద పడింది. అలా కింద పడినా కూడా నా వంక అదోలా చూసిందేకానీ, సిగ్గుపడలేదు! పైగా 'సిగ్గు ఇంకా లేదా!' అని నన్ను సవాల్ చేసింది! 'ఇంత అందమైన అనుభవం నీ జీవితంలో రావాలన్నా వస్తుందా?' అంటూ ఒయ్యారా లొలికించింది!"

"మరి నువ్వేం చేశావ్?" విక్రమ్ అడిగాడు.

"నా పక్కన ఒక్క క్షణం కూడా నిలిచేందుకు బుద్ధి కాలేదు! వెంటనే నా కాలేజి పుస్తకాలు తెచ్చి, వాటిని తీసుకుని అక్కడ్నించి వెళ్ళిపోయాను. ఇంటికి తీసుకొచ్చి కూడా కాస్త నా అనుమానం

వీణమీద ప్రతీకారం తీర్చుకోమని నన్ను పోరు పెట్టసాగింది.''

''అయితే, ఎలా తీర్చుదామనుకుంటున్నావ్ రా, ఆమె మీద ప్రతీకారం?'' విక్రమ్ అడిగాడు.

''వీణను కసితీరా అనుభవించి ఇంకెప్పుడూ, ఇంకెవ్వరితోనూ ఆమె మళ్ళీ అలా ప్రవర్తించకుండా ఉండేలా బుద్ధి చెపితేనే కానీ నా పగ తీరదు!''

రవి మాటల్లోని కరుకుదనాన్ని, ప్రతీకార వాంఛనూ గమనించాడు విక్రమ్.

''అరె! ఎందుకురా అంత ఆవేశ పడతావ్? నీకు కావలసిందల్లా వీణను నీ దగ్గిరికి ఒంటరిగా తీసుకుని రావడమే కదా?'' తానొక సిగరెట్ వెలిగించు కుంటూ రవికికూడా ఆఫర్ చేశాడు విక్రమ్.

''సారీ రా! నేను సిగరెట్ తాగనని నీకు తెలుసు!''

''అరె! అప్పరాల్ సిగరెట్ తాగలేని వాడివి- ఆడదాని మీద ఎలా పగ తీర్చుకుంటావు రా? కమాన్...టేకిట్! ఒక్క సిగరెట్ తాగి చూడు—నీ కెంత రిలీఫ్‌గా ఉంటుందో! అందుకనే రా మేమంతా దీనికి బానిసలం అయిపోయాం.''

తటపటాయిస్తూనే సిగరెట్ నోట్లో పెట్టు కున్నాడు రవి. తన జీవితంలో మొదటిసారి ఏదో తప్పు చేస్తున్న వాడిలా బాధ పడినా, వీణ మీద తీర్చు కొనే పగముందు సిగరెట్ కాల్చడం నథింగ్ అని పించింది.

సిగరెట్ పొగను బయటకు వదులుతూ, విక్రమ్ భుజం మీద చెయ్యివేసి, ''మ వ్యసనాన్నేటంత తేలిక కాదు ఒక ఆడ పిల్లమీద పగ తీర్చుకోవడం. అందులోనూ నా పగను నేను తీయగా తీర్చుకోవాలి! అయితే, మ వ్యటువంటి పనులు సాధించడంలో ఘనుడవనే నిన్ను ఆశ్రయిస్తున్నాను'' అని దగ్గుతూ మాలుతున్న ధోరణిలో అన్నాడు రవి.

''రవీ! నువ్వేం కంగారు పడకు. రేపు రాత్రికి నా రూమ్‌లోకి వీణను తీసుకుని వచ్చే బాధ్యత నాది. అది నాకు ఫడిలేయ్ అయితే. ఒక విషయం నువ్వు తప్పు చేస్తున్నానని బాధపడి మనస్సూనుకు మధ్యలోనే క్లైమాక్సు పాడేయ్యవు కదా?''

''విక్రమ్! నేను చేసేది తప్పు కాదురా? పగ తీర్చుకోవాలను కొంటున్నా. నాగుబాము జోలికి ఎవ్వరూ పోకపోతే అదేమీ చెయ్యదు కానీ, ఏమాత్రం రెచ్చ గొట్టినా అది పగ బడుతుంది. నే నిప్పుడు నాగు పామును.'' సిగరెట్ పొగను గట్టిగా బయటికి వదు లుతూ అన్నాడు రవి.

రెండు నిమిషాలు ఎవ్వరూ మాట్లాడలేదు.

''అరే విక్రమ్! సిగరెట్లు కాలుస్తున్నప్పుడు ఇంత హాయిగా ఉంటుందా! ఇన్నాళ్ళూ ఇందులో ఇంత మజా ఉంటుందని తెలుసుకో లేకపోయాన్రా!'' నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ అన్నాడు రవి.

''ఓరి పిచ్చి నాయనా! ఈ రోజుల్లో కాలేజీలో చేరిన ప్రతి కుర్రకుంకా సిగరెట్, బ్రాందీల్ని మంచి నీళ్ళు తాగినంత తేలికగా తాగేస్తున్నార్రా! నువ్వింకా రాతి యుగంలోనే ఉన్నావ్, కమాన్! బాగా అలిసి పోయావ్—ఒక రెండు పెగ్గులు విస్కీ కొడదాం. మంచి మూడ్ వస్తుంది. ఆ తరవాత వీణను నీ వద్దకు ఎలా తెచ్చేదీ ప్లాన్‌తో సహా చెపుతాను!'' రవిని మాటలతో రెచ్చ కొట్టాడు విక్రమ్.

''విక్రమ్! ఏమిటి నువ్వనేది? తాగుడా! ఇంపాజిబుల్.'' భయంగా అన్నాడు రవి.

''దీన్ని తాగుడనర్రా. డ్రింక్ అంటారు అంతే!''

''ఏం పేరైనా చెప్పు—నేనుమటుకు తాగను. నేను తాగానని నా భార్యకు తెలిస్తే వెంటనే మా కాపురంలో అగ్నిపర్వతాలు బద్దలవుతాయి.''

''అంత పిరికి పందవైతే ఎలారా? అంత నీ భార్య మీద గదుతుందని భయపడితే రాత్రికి నా రూమ్‌లోనే పడుకో? నువ్వు అర్జెంటుగా కాంపుకి వెళ్ళినట్లు, ఎల్లుండి ఉదయానికల్లా తిరిగి వస్తావనీ నేను ఆవిడకు ఫోన్ చేసి చెపుతాను.''

విక్రమ్‌ను మధ్యలో ఆపబోయిన రవి నోటిమీద చెయ్యివేసి—''ఒక్క రెండురోజులు నీ భార్యను మరిచి పోవోయ్! నిన్ను ఒక చవటలా ట్రీట్ చేసిన ఆ వీణకు బుద్ధి చెప్పగానే బుద్ధిమంతుడిలా ఇంటికి పోదువు గాని. అసలు నువ్వు నాలుగురోజులనుండి సరిగ్గా నిద్ర కూడా పోయినట్లు లేదు. రెండు పెగ్గులు వేసుకొంటే ప్రశాంతంగా నిద్రపోగలవు. రేపు పగలంతా విశ్రాంతి తీసుకొన్నావంటే సాయం త్రానికల్లా వీణ నీ కాళ్ళ దగ్గర ఉండే ఏర్పాటు చేస్తాను? ఆ తరవాత నీ ఇష్టం. మరి అలా కాక ఇప్పుడే ఇంటికి పోతానంటే నాకేం అభ్యంతరం లేదు. నేనొక నిమిషంలో వీణనూ, నిన్నూ కూడా మరిచిపోగలను.''

విక్రమ్ మాటల్ని రవిలోని రాక్షసుడు విన్నాడు. అప్పటికే అతని అంతరాత్మ మత్తులోకి దిగిపోయి, హాయిగా విశ్రాంతి తీసుకొంటూంది. ఇక ఆ రాక్షసుడికి బోలెడంత పని.

''సరేరా విక్రమ్! నువ్వు చెప్పిన ఐడియా బాగానే ఉంది. ఈ పరిస్థితుల్లో నేను ఇంటికి వెళ్ళినా, నా భార్యతో అసలు సరిగ్గా మాట్లాడలేను కూడా. కమాన్! ఫ్రిజ్ లోంచి నీ మందులు బయటికి తియ్!'' రవిలోని రాక్షసుడు తొందర పడసాగాడు.

క్షణాల్లో ఐస్ వాటర్, విస్కీ బాటిల్, గ్లాసులు టేబుల్ మీదికి వచ్చాయి.

గ్లాసు పట్టుకోగానే రవికి చేతులు వణకడం, విక్రమ్ అతడికి ధైర్యం చెప్పడం, 'రేపు'ను గుర్తు చేస్తూ అతడిని రెచ్చ గొట్టడం కూడా క్షణాల్లోనే కష్టం పడకుండా జరిగిపోయింది.

రవి నెమ్మదిగా గ్లాసు చేత్తో పట్టుకొని సిప్ చేస్తూంటే ఏదో ఒకలాటమయిన హాయికీ, తృప్తికీ లోను కాసాగాడు. అలా రెండు మూడు పెగ్గులు తాగగానే అతడి లోని రాక్షసుడు కూడా తట్టుకోలేక మత్తులోకి జారాడు.

అలవాటయిన విక్రమ్ అంతా తేలికగా పడి పోలేదు. నెమ్మదిగా లేచి, తలుపులన్నీ వేసి రవిని జాగ్రత్తగా బెడ్ మీద పడుకోబెట్టి తాను కూడా బద్ధకంగా అదే బెడ్ మీదికి ఒరిగిపోయాడు.

గంటలు గడుస్తున్నాయి. రవి ఈ లోకంలో లేడు. ఈ లోకంలో ఉన్న అతడి భార్య మాత్రం—రవి రాక కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తూంది. ఆమెకు ఫోన్ చేస్తానన్న విక్రమ్ ఆ విషయాన్నంత సీరియస్‌గా తీసుకోలేదు. ఎందుకంటే అతడికి భార్యాభర్తల అనురాగాల

డా॥ పి. వి. కె. రావ్, B.A.



సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్వాన్-వైద్యాచార్య)
వివాహము వాయిదా వేయ నవసరము లేదు. దురభ్యాస ములవలన కలిగిన వరములు బలహీనత, సుఖవ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు ... ...

రావూస్ క్లినిక్,
టి.బి.రోడ్, తెనాలి. ఫోన్: 700.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేచనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!

వర్ధమాన రచయిత్రి
వై. జి. భవాని
వెరైటీ నవలలు

కన్నెమనసు రు. 11-00
జీవితంలో ఒకభాగమిది రు. 11-00
రాగానుబంధాలు రు. 11-00

పై నవలలు ఒకేసారి తెప్పించుకొనువారు రు. 30/— ఎం. ఓ. చేసిన పోస్టేజి ఉచితం. లేదా ఏ ఒక్క పుస్తకం కావల్సిన రు. 10/— ఎం. ఓ. చేయండి. ఆ రూపాయికి వి. పి. పంపుతాము.

వివరాలకు:
శ్రీ కవితా పబ్లికేషన్స్
మ్యూజియం రోడ్, విజయవాడ-2.

గురించి ఏమీ తెలియదు. ఇక రవికి భార్యన్న, కూడా గుర్తుకు రానివ్వకుండా జాగ్రత్త పడ్డాడు అతడిలోని రాక్షసుడు.

రోజూ లాగానే రాత్రి ముగిసి తెల్లారబోతూంది. మత్తుగా వీణ ఆలోచనలతో పడుకొన్న విక్రమ్ ఆ మరునాడు వీణను రవి కోసం తీసుకొని వచ్చి, అతణ్ణి అడ్డం పెట్టుకొని, తనెలా ఆ క్షణాల్ని సద్వినియోగం చేసుకోవాలా? అని కలలు కంటున్నాడు. కలల్లో అతని కోరిక ఫలించిందేమో? గట్టిగా, మత్తుగా—"వీణా! వీణా! నువ్వే నా ప్రాణం. రవి నిజంగా పిచ్చివాడు, వీణా! వీణా డాలింగ్! రవి నిన్ను సుఖ పెట్టలేడు. కమాన్. రా! నా మాట కాదనకు" అంటూ పక్కనే పడుకొన్న రవిని నిమిరేయసాగాడు.

విక్రమ్ హడావుడికి ఈ లోకంలో పడ్డాడు రవి. అతడిని వినిపించుకొని లేచి కూర్చున్నాడు. విక్రమ్ ఇంకా కలవరిస్తూనే ఉన్నాడు.

మత్తు వదిలిపోయి, ప్రశాంతంగా ఉన్న రవికి విక్రమ్ కలవరింతలు స్పష్టంగా వినిపించసాగాయి. అతడికి విక్రమ్ భావాలు అర్థం కావడానికి ఎంతో సమయం పట్టలేదు. విక్రమ్ అమ్మాయిల ఆటల్లో ఎంత నిపుణుడో రవికి బాగా తెలుసు. తన పేరు అడ్డం పెట్టుకొని, విక్రమ్ ఇంకొక ఆట ఆడదామను కొంటున్నాడని రవికి తెలిసిపోయింది.

తానెక్కడ ఉన్నాడో, రాత్రి అలా ఎందుకు ప్రవర్తించాడో గుర్తు తెచ్చుకోవడానికి ప్రయత్నించాడు రవి.

అప్పటాల్! ఒక ఆడపిల్ల— వయసుపొంగే పొగరుతో తన మీద విసిరిన విసుర్లకు తానెంత పతనం కావడానికి సిద్ధపడ్డాడో తలుచుకొంటే అతని మీద అతనికే అసహ్యం వేసింది! పగ పేరుతో సిగరెట్లకూ, తాగుడుకూ కూడా వాంతి వలికాడు. అనురాగం చిందించే భార్యనూ, బాబునూ మరిచి పోయే స్థితికి కూడా చేరాడు తను.

ప్రతి మనిషి ఎప్పుడో ఒకప్పుడు కొన్ని భయంకరమైన అనుభవాలకు గురి కాక తప్పదు. ఆ క్షణాల్లో భయంతోనైతేనేమి, కోపంతోనైతేనేమి అతన్ని అతడు మరిచిపోతాడు. ఆ సమయంలో అత నేం చేస్తున్నాడో అతనికే తెలియదు. సంఘంలో ఎంతో గొప్ప మనిషిగా పేరు పొంది ఉండవచ్చు. ఎన్నో పుణ్యకార్యాలు చేయవచ్చు. ఎంత మందినో ఆపదల నుండి కాపాడవచ్చు. కానీ, అదే మనిషి కొన్ని కొన్ని సందర్భాలలో తనను తాను మరిచిపోతాడు. ఆ క్షణాలు అతడిని రాక్షసుడుగా మార్చి వేస్తాయి. ఆ క్షణాల్లో మనిషి ఆత్మహత్య చేసుకోవడానికైనా, వేరొకడిని హత్య చేయడానికైనా కూడా వెనుకాడడు. ఆలా వచ్చిన కోపానికి తట్టుకొని కాస్త ప్రశాంతంగా ఆలోచిస్తే తాను చేయబోయిన పని తనకే అసహ్యంగా కని పిస్తుంది.

ఆ సమయంలో రవిలోని రాక్షసుడికీ, అతడిలోని మానవత్వానికీ జరిగిన భీకర సమరంలో అతడి మానవత్వమే నెగ్గింది.

సూర్యోదయం అవుతూంది. వాతావరణం ప్రశాంతంగా ఉంది. చీకటి నుండి వెలుగులోకి వస్తున్నానన్న అనుభూతితో ఇల్లు చేరాడు రవి. ★


# 卐 శుభం లాభం 卐

దీపాల తోరణాలతో కలకలలాడుతూ
దీపావళి రావాలి.
కొత్త ఖాతా పుస్తకాలను కొనాలి.
వాటిలో అందంగుండే
కెమెల్ నలుపు సిరాతో రాయాలి.
రెంటిలో ఏదీ కూడా వాతావరణపు
దాటికి చెరిగిపోదు, వెలిసిపోదు.




**కెమెల్**
**నలుపు**
**సిరా**

S 804 Tel



# చెవుడు

దయచేసి మా స్పెషలిస్టును సంప్రదించి ఉచిత ప్రదర్శన పొంది మీ చెవుడుకి సరియైన చికిత్స సాధనకై సలహా పొందండి. వారు ఆడియోమీటరుతో మీ చెవులను పరీక్షించి మా దగ్గర గల **DANAVOX - DENMARK** శ్రవణ యంత్రములలో గల అనేక రకములలో మీకు తగినది నిర్ణయిస్తారు. ఇతరులకు కనిపించకుండ ధరించగల శ్రవణ యంత్రములు కూడా మా వద్ద కలవు. మీరు దానిని కొనవచ్చును, లేదా ఆర్డరు ఈయవచ్చును. మీ వినికిడి సాధనాలకు మరమ్మతు చేసి వెంటనే ఇవ్వగలము. పాత వినికిడి సాధనాలను కొత్త వాటితో మార్చుకొనవచ్చును. ఈ క్రింది చోట్ల వారిని కలవండి :—

| | | |
|---|---|---|
| 1. విశాఖపట్టణము | హోటల్ ఫ్లాటీ, డాబా గార్డెన్స్ | ప్రతి నెల 15వ తారీఖున |
| 2. కాకినాడ | ద్వారకా లాడ్జి, రాజా రామ్‌మోహన్‌రాయ్ రోడ్డు | ప్రతి నెల 16వ తారీఖున |
| 3. రాజమండ్రి | హోటల్ పంచవటి, మునిసిపల్ స్కూల్ ఎదురుగా | ప్రతి నెల 17వ తారీఖున |
| 4. తణుకు | హోటల్ మధుమతి, మెయిన్ రోడ్డు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నము 2 గంటల వరకు | ప్రతి నెల 18వ తారీఖున |
| 5. విజయవాడ | వెల్‌కమ్ హోటల్, గాంధీనగర్ | ప్రతి నెల 19వ తారీఖున |
| 6. గుంటూరు | ఉడిపి శ్రీకృష్ణభవన్, రైల్వే స్టేషన్ రోడ్డు | ప్రతి నెల 20వ తారీఖున |

దీనిని ఇంటిమేషన్‌గా భావించి మీ అవసరాల నిమిత్తం మమ్ము సంప్రదించ గోరెదము. సంప్రదించు వేళలు: ఉదయం 9—00 నుండి సాయంత్రము 6—00 గంటల వరకు. అన్ని స్థలములలో ప్రతి రోజు

## నియో మోడరన్ రేడియో అండ్ ఎలెక్ట్రానిక్స్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది.

లక్ష్మీనరసు హౌస్, 95, పార్క్‌లేన్, సికింద్రాబాద్-3.

ఫోన్: 76700